రైల్వే అవేర్‌నెస్ ఫోరం విరాళాల సేకరణ

నెక్కొండ, అక్టోబర్ 21: నెక్కొండలో పలు రైళ్ల హాల్టింగ్, రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యాల కల్పన కోసం ఏర్పాటైన రైల్వే అవేర్‌నెస్ ఫోరం ఆధ్వర్యంలో పలు రాజకీయ పక్షాల నాయకులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన నాయకులు సోమవారం సమావేశమయ్యారు. రైల్వే అవేర్‌నెస్ ప్రోగ్రాం కన్వీనర్ గోరంటల వెంకటనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వివిధ వర్గాల నుంచి విరాళాలను సేకరించారు. రైళ్ల హాల్టింగ్ కోసం రాజకీయాలకతీతంగా ఒక్కటై పోరాడాలని నిర్ణయించారు.

ఎస్ఏ-1 పరీక్షల తీరును తనిఖీ

రాయపర్తి, అక్టోబర్ 21: మండలంలోని కొండూరు జడ్పీ పాఠశాలలో సమ్మెటివ్ అసెస్‌మెంట్ వన్ పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారె కృష్ణమూర్తి తనిఖీ చేశారు. కొండూరు, తిరుమలాయపల్లి, కేజీబీవీల్లో పరీక్షల తీరును పరిశీలించారు. తొలిరోజు తెలుగు పరీక్ష పేపర్‌ను విద్యార్థులు రాయగా చూశారు. ప్రధానోపాధ్యాయులు ఏ పద్మలత, కవిత, సతీష్, రజనీకాంత్, మల్లేశం పాల్గొన్నారు.

రవిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 21: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జోనుగోని రవి కాలికి ఇటీవల సర్జరీ అయింది. సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య పరామర్శించారు. కాలు సర్జరీపై అడిగి తెలుసుకున్నారు.

కొట్టుకున్న విద్యార్థులు.. ఒకరికి పగిలిన దవడ

కరీమాబాద్, అక్టోబర్ 21: ఇద్దరు విద్యార్థులు ఓ విద్యార్థిని కొట్టడంతో దవడ పగిలిన ఘటన బీరన్నకుంట కరీమాబాద్ పాఠశాలలో ఆలస్యంగా వెలుగు చూసింది. రెండు రోజుల క్రితం ఓ విద్యార్థిపై ఇద్దరు దాడి చేసినట్లుగా తెలిసింది. దీంతో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. విద్యార్థి విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లగా వారు కొట్టిన విద్యార్థుల తల్లిదండ్రులను పిలిచినా స్పందించలేదని పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థిని తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా దవడ పగిలిందని ఆపరేషన్ చేయించాలని చెప్పినట్లుగా తెలిసింది.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గీసుగొండ, అక్టోబర్ 21 : మండలంలోని ఎలుకుర్తి శివారు జ్ఞానశ్రీ పౌల్ట్రీఫాంలో అక్రమంగా నిల్వ చేసిన 12.4క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు సీఐ జీ.బాబులాల్ తెలిపారు. ఫాం నిర్వాహకుడు బొమ్మినేని రాజేంద్రప్రసాద్‌రెడ్డి చుట్టుపక్కల గ్రామాల్లో పీడీఎస్ బియ్యాన్ని సేకరించి కోళ్లకు దాణాగా ఉపయోగిస్తున్నాడు. దాడి చేసి బియ్యాన్ని పట్టుకున్నామని, వాటి విలువ రూ.28,750 ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సై దీలీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★అశోక్ మోటార్స్ కంపెనీ తరపున ప్రతీ మండలంలో పనిచేయుటకు డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ & BDM లు కావలెను. వెంటనే సంప్రదించగలరు. సెల్:9490320345

NTW-000

CHANGE OF NAME

★I, AKULA SRI VANI (New Name), previously called MANASA AKULA (Old Name), and R/o H.No. 8-7-62, Govindarajulagutta, Girmajipet, Warangal Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గీతకార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు

- మంత్రి కొండా సురేఖ
- ఎనుమాముల మార్కెట్‌లో పంపిణీ

కాటమయ్య కిట్స్ పంపిణీ చేస్తున్న మంత్రి కొండా సురేఖ

కాశీబుగ్గ, అక్టోబర్ 21 : కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నట్లు అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం మార్కెట్ పరిధిలోని పల్లీ, పసుపు యార్డులో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గీతా కార్మికులు తాటిచెట్టు పైనుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ప్రత్యేక కిట్లను చేసిందని పేర్కొన్నారు. ఆరు పరికరాలు ఉన్న కిట్‌ను తయారు చేసినట్లు తెలిపారు. కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10వేల మంది గీతా కార్మికులకు కిట్టులు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రూ.55లక్షల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కిట్‌లు అందిస్తున్నామని, వరంగల్ తూర్పులో 116 మందికి అందజేసినట్లు వివరించారు. గీత కార్మికుడు మరణిస్తే రూ.25వేలు, ప్రమాదం జరిగితే రూ.15వేలు పరిహారం, మృతి చెందిన వారికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ పరిధిలోని తాటిచెట్టును కిట్ సహకారంతో గౌడ్ ఎక్కిన తీరు పరిశీలించారు. కలెక్టర్ సత్యశారద, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా అబ్కారీ అధికారి చంద్రశేఖర్, కార్పొరేటర్లు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. కాగా, ఉర్సు కరీమాబాద్‌కు చెందిన దివ్యాంగుడు బత్తిర రాజుగౌడ్‌కు కాటమయ్య కిట్ అందించారు. మంత్రి, కలెక్టర్ కొందరికి కాటమయ్య కిట్స్ పంపిణీ చేసి వెళ్లిపోయాక బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, గౌడ సంఘం నాయకులు తాటిచెట్ట ఎక్కలేని దివ్యాంగుడు ట్రై సైకిల్‌పై రాగా కిట్ అందించడం పలువురిని విస్మయానికి గురిచేసింది. అర్హులకు కాకుండా అనర్హులకు ఇవ్వడం సరికాదని అంటున్నారు. కాగా, సీసీఐ అధికారులు పత్తిలో 18శాతం తేమ నిర్ణయించి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఇక్కడే మంత్రి సురేఖకు వినతిపత్రం అందజేశారు. వర్షాలు కురిసి పత్తికి తెగుళ్లు సోకి దిగుబడి తగ్గినందున రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు కృషి చేయాలని కోరారు. వరంగల్ ఎనుమాము మార్కెట్‌లో సుమారు 5వేల మంది కార్మికులు బతుకుతున్నారని, సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కార్మికులకు ఉపాధి కల్పించాలని మంత్రి సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు పలు కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. గన్నీ బ్యాగుల్లో తీసుకువచ్చిన సన్నకారు రైతుల సరుకును కూడా సీసీఐ కొనుగోలు చేయడం లేదని తెలిపారు.

బొడ్రాయి మంత్రి పూజలు

గిర్మాజీపేట: వరంగల్ నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని సాకరాశికుంట, హనుమాన్‌నగర్, శాంతి నగర్‌కు సంబంధించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం పూజల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. మంత్రికి కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు ముష్కమల్ల సుధాకర్, సభ్యులు, పండితులు స్వాగతం పలికారు. మంత్రిని కమిటీ సభ్యులు సత్కరించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ

పీఎస్‌ను తనిఖీ చేసిన సీపీ

కరీమాబాద్, అక్టోబర్ 21: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం రాత్రి మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు సేవలను అందించేందుకు నిరంతరం స్టేషన్‌లో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సీఐ రమేశ్‌ను అడగి పలు వివరాలను తెలుసుకున్నారు.

బుద్ధాదిత్యపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట రూరల్, అక్టోబర్ 21: రాహుల్‌గాంధీపై హత్య బెదిరింపులకు పాల్పడిన బుద్ధాదిత్య మహంతిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు జయ్యారపు అఖిల్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో టౌన్ సీఐ రమణమూర్తికి ఫిర్యాదు చేశారు.

ప్రైవేట్ పీఈటీల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నూతన కమిటీని సన్మానిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

నర్సంపేట రూరల్, అక్టోబర్ 21: జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సమావేశం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, అధ్యక్షుడిగా నాడెం సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పరికి ప్రశాంత్, రచ్చ భవానీ చంద్, ప్రధాన కార్యదర్శిగా యాట రవికుమార్ ముదిరాజ్, కోశాధికారిగా ఇటుకాల దేవేందర్, సహాయ కార్యదర్శులుగా ఓరుగంటి మహేశ్, ఉర్సుల శేఖర్ యాదవ్, క్రీడా కార్యదర్శులుగా కీర్తి శివప్రసాద్, ఉడుతల శ్రీకాంత్, ఈక కృష్ణ, దొడ్డ కిరణ్, మాదాసి అజయ్‌కుమార్, వజ్జ రాజేశ్, బూర్క మహేందర్, కుంట విజేందర్, తోలెం సూర్యంతోపాటు మరో 13మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్, రెగ్యులేషన్స్ కమిటీ కన్వీనర్, ప్రొఫెసర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ సోనబోయిన సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బానోత్ దేవీలాల్ అభినందించారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ర్యాలీలో హమాలీ యూనియన్ కార్మికులు

నర్సంపేట రూరల్, అక్టోబర్ 21: అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో హమాలీ యూనియన్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలన్నారు. గ్రాట్యూటీ బోనస్ చట్టాల ఇన్సూరెన్స్ చట్టాలను అమలు చేయాలని కోరారు. ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యవసాయశాఖ కార్మికుల కార్యదర్శి అక్కపెల్లి రమేశ్, నాయకులు నర్సింగం, మల్లయ్య, మహేందర్, రవి, కుమారస్వామి, కిషోర్, వీరస్వామి, కుమార్ ఉన్నారు.

చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలి

ఖానాపురం, అక్టోబర్ 21 : ప్రతి విద్యార్థికి తెలుగు, ఇంగ్లిష్ చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్‌తేజ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఖానాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలను బుధరావుపేట, మంగళవారిపేట ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఏఎంఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. నేషనల్ అచీవ్‌మెంట్ టెస్ట్‌లో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని సూచించారు. కాంప్లెక్స్ సీఆర్‌పీ రమేశ్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా అన్వర్

వర్ధన్నపేట, అక్టోబర్ 21: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఎండీ.అన్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఫోరమ్ మహిళా విభాగం అధ్యక్షురాలి నుంచి నియామక పత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతోపాటు నెలకు రూ.25వేల పింఛన్ మంజూరు చేయాలని వారు కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు

ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న జర్నలిస్టులు

వర్ధన్నపేట, అక్టోబర్ 21 : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వర్ధన్నపేట ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు మంగళవారం హనుమకొండలోని ఆయన స్వగృహంలో కలిసిశారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న ప్రెస్‌క్లబ్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు వర్తించేలా కృషి చేస్తానని చెప్పారు. ఐత ప్రవీణ్, మల్లెపాక కుమార్, నాంపెల్లి మల్లేశం, బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, విక్రమ్, భాస్కర్, మురళి, కర్ణాకర్, వేణు, రాజకొమురయ్య, హరీశ్ పాల్గొన్నారు.

సభ్యీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వర్ధన్నపేట, అక్టోబర్ 21: గ్రామీణ ప్రాంత మహిళలు సభ్యీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సెలర్ శోభారాణి, కేస్ వర్కర్ తిరుమల సూచించారు. మండలంలోని బండౌతాపురం, ఇల్లందకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సభ్యీ కేంద్రం సేవలను వివరించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సభ్యీ ద్వారా మహిళలు, పిల్లలకు అనేక రకాలైన సేవలను అందించడం జరుగుతుందని చెప్పారు. మహిళలకు పోలీసుల సాయం, న్యాయసాయం, వైద్యం, తాత్కాలిక వసతి వంటి సేవలను నిత్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మహిళలు, సీనియర్ సిటిజన్లు టోల్‌ఫ్రీ నంబర్లు 100, 181, 14567లకు సాయం కోసం ఫోన్ చేస్తే వెంటనే వారికి సహాయం అందుతుందని వివరించారు. మహిళా సంఘాల వీవోలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

నర్సంపేట రూరల్, అక్టోబర్ 21: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని లీడ్‌బ్యాంక్ ప్రతినిధి, యూనియన్ బ్యాంక్ కౌన్సెలర్ భాస్కరచారి అన్నారు. సోమవారం మండలంలోని రాజుపేట రైతువేదికలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కళ్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పలు పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ నుంచి రుణం పొందాలంటే సరైన సిబిల్ స్కోర్ ఉండాలని సూచించారు. సైబర్ మోసాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. సంస్థ కో ఆర్డినేటర్ ఈదునూరి రమేశ్, పంచాయతీ కార్యదర్శి సాయిరాం, ముబీన్‌ఖాన్, సౌజన్య, శ్వేత ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

గీసుగొండ, అక్టోబర్ 21 : మహిళలు సమాజంలో ఆర్థికంగా ఎదగాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ అన్నారు. సోమవారం మండలంలోని కోనాయిమాకులలో సర్వోదయ యూత్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా మహిళలకు రుణసాయం అందించారు. ఈసందర్భంగా సర్వోదయ అందిస్తున్న రుణంతో కిరాణషాపులు, గేదెలు, పండ్ల షాపులను ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందాలని సూచించారు. మహిళలు కష్టపడి పనిచేయడం కాకుండా తెలివితో పనిచేయాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐ మహేందర్, మహిళలు రాధికా, ప్రాజెక్టు మేనేజర్ కవిరాజు, కోఆర్డినేటర్ ఇందిరా, రవీందర్, అక్తర్ పాల్గొన్నారు.

సవాల్ విసిరి.. చర్చకు రాలే..

- రెచ్చగొట్టేలా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు
- అంబేద్కర్ సెంటర్‌కు వచ్చి ఆగ్రహించిన బీఆర్ఎస్ నాయకులు

పర్వతరి చౌరస్తాలో ఎదురు చూస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రేణులు

పర్వతగిరి, అక్టోబర్ 21: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సవాల్ విసిరిన పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు చర్చకు రాకుండా పోయారు. దీంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్‌గౌడ్ సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసాపై కాంగ్రెస్ మోసం చేయడంతో ఆదివారం బీఆర్ఎస్ మండల నాయకులు ధర్నా చేయగా, కాంగ్రెస్ మండల నాయకులు సాయంత్రం విలేకరుల సమావేశంలో పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రైతులకు చేసిందేమీ లేదని ఆరోపించారు. దమ్ముంటే పర్వతగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద చర్చకు రావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ సవాల్ విసిరారు. సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులకు చేసిన లబ్ధిపై బహిరంగా చర్చించేందుకు సోమవారం ఉదయమే అంబేద్కర్ సెంటర్‌కు వచ్చారు. చాలాసేపు ఎదురుచూసినా కాంగ్రెస్ నాయకులు ఎవరూ రాకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు అక్కడే విలేకరులతో మాట్లాడారు. చర్చలకు వచ్చే సత్తా లేనప్పుడు సవాల్ చేయడం ఎందుకు? అని బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. రాజకీయాల్లో హూందాతో మెలగాలని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా ఆరు గ్యారెంటీల అమలుకు కృషిచేయాలన్నారు. కొంకపాక మాజీ ఎంపీటీసీ కర్మిళ్ల మోహన్‌రావు, మాజీ జడ్పీటీసీ లునావత్ పంతులు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోయినపెల్లి యుగేందర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా మెంబర్ చింతపట్ల సోమేశ్వర్‌రావు, మోహన్‌రావు, మాజీ సర్పంచులు బానోత్ వెంకన్న, ఏర్పుల శ్రీనివాస్, చిన్నపాక శ్రీనివాస్, తొటి దేవేందర్, గోపగాని రాజు, మాధవరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గంధం బాలరాజు, గోనె సంపత్, పంజా మహేశ్, చింతల శ్రీనివాస్, సూర అశోక్, బూర శ్యామ్, మహిళా నాయకురాలు బరిగెల విజయ, శనిగరం శశిరేఖ, దర్నోజు దేవేందర్, భూక్య రవి, జీడి గట్టయ్య, సంపత్‌రావు, కాట్రోజు రాజు, భూక్య వీరన్న, రమేష్, బాస్కర్, కిషన్, నరేష్, శ్రీకాంత్, అజయ్ పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ

నివాళులు అర్పిస్తున్న 4వ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాశ్

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

నర్సంపేట రూరల్: కొవ్వొత్తుల ర్యాలీలో నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్

కరీమాబాద్/ నర్సంపేట రూరల్/ నెక్కొండ, అక్టోబర్ 21: పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని 4వ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాశ్, పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ తెలిపారు. మామునూరులోని బెటాలియన్‌లో, పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కమాండెంట్ రాంప్రకాశ్, పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నర్సంపేట పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి అంగడిసెంటర్ మీదుగా వరంగల్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, పోలీసులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి, రూరల్ సీఐ సాయిరమణ, నర్సంపేట ఎస్సైలు అరుణ్‌కుమార్, రవికుమార్ ఉన్నారు. నెక్కొండలో పోలీసులు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలి నుంచి హైస్కూల్ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో యువజన సంఘాల నాయకులు, వివిధ పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు. అమరవీరుల సంస్మరణ సందర్భంగా ఎస్సై మహేందర్ వనప్రేమికుడు నల్లగొండ సమయ్యతో కలిసి మొక్కలను నాటారు.

తాగునీటి పైపునకు మరమ్మతులు

మరమ్మతు చేస్తున్న జీడబ్ల్యూఎంసీ సిబ్బంది

ఖిలావరంగల్, అక్టోబర్ 21: శివనగర్ ఇసుక అడ్డా ఖమ్మం ప్రధాన రహదారిపై అండర్ రైల్వేగేటు ప్రాంతానికి నీటి సరఫరా చేసే ప్రధాన పైపు ఆదివారం పగిలి తాగునీరు వృథాగా పోయింది. భారీగా నీరు రోడ్డుపై ప్రవహించింది. స్థానికుల సమాచారం మేరకు సంబంధిత అధికారులు తాగునీటి సరఫరాను నిలిపివేశారు. సోమవారం పైపునకు మరమ్మతులు చేపట్టారు. 5 గంటల పాటు శ్రమించి మరమ్మతులు పూర్తి చేశారు. కాగా ఈ పనుల కారణంగా శివనగర్, ఏకశిలానగర్ తదితర ప్రాంతాల్లో తాగునీటికి అంతరాయం ఏర్పడింది.

వివాహిత అదృశ్యం

సునీత (ఫైల్)

దుగ్గొండి, అక్టోబర్ 21: మండలంలోని గిర్నిబావి ఓ వివాహిత అదృశ్యమైంది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గీసుగొండ మండలం కొమ్మాల శివారు దస్రుతండాకు చెందిన కేలోత్ సునీత(28) అనారోగ్యంతో ఉండగా చికిత్స కోసం భర్త రవి ఈనెల 20న గిర్నిబావిలో ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లాడు. తన బైక్‌లో పెట్రోల్ పోయించుకునేందుకు స్థానిక బంకు వద్దకు వెళ్లగా, ఆమె కూరగాయలు కొనేందుకు సాయంత్రం 4గంటలకు సెంటర్‌కు వెళ్లింది. భర్త తిరిగి గిర్నిబావి సెంటర్‌కు రాగా ఆమె కనిపించలేదు. తల్లిగారింటి వద్ద, బంధువుల ఇళ్లలో ఆరా ఆచూకీ లేకపోవడంతో భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వివాహిత నీలం రంగు చీర ధరించి, కోల ముఖం, ఎరుపు రంగులో ఉంటుంది. ఆచూకీ తెలిసిన వారు ఎస్సై 8712685232, స్టేషన్ ఫోన్ నంబర్ 8712685022కు సమాచారం ఇవ్వాలని కోరారు.

వేలిముద్రలతో వృద్ధురాలి డబ్బులు డ్రా

బ్యాంకుమిత్రపై పోలీసులకు ఫిర్యాదు

గోనె ధనమ్మ

నల్లబెల్లి, అక్టోబర్ 21: బ్యాంకు మిత్ర సెంటర్ నిర్వాహకుడు ఓ వృద్ధురాలి వేలిముద్రలు తీసుకొని ఆమె ఖాతాలోని డబ్బులు కాజేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. మండలంలోని గుండ్లపహాడ్‌కు చెందిన వ్యక్తి యూనియన్ బ్యాంకు నర